జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం 16-2-2025 శ్రీకాకుళం సంపుటి: 2 సంచిక: 249 పేజీలు: 4 వెల : రూ.7

## రెవెన్యూ కనుసన్నల్లోనే..
# పీడీఎఫ్ బియ్యం తరలింపు



* మర్రిపాడు వద్ద 40 బస్తాల బియ్యం పట్టుకున్న యువకులు * రెవెన్యూ, పోలీసులకు సమాచారం * కనీసం పట్టించుకోని అధికారులు * ఎవరూ రాకపోవడంతో దర్జాగా వెళ్లిపోయిన వ్యాన్ డ్రైవర్ * రెవెన్యూ, పోలీసు సిబ్బంది తీరుపై సర్వత్రా విమర్శలు



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 15 (వార్త):** సంతబొమ్మాళి మండలంలోని మర్రిపాడు వద్ద అక్రమంగా పీడీఎఫ్ బియ్యం తరలిపోతున్నా రెవెన్యూ, పోలీస్ అధికారులు పట్టించుకోవడంతో విమర్శలు వినిపిస్తున్నాయి. కోటబొమ్మాళికి చెందిన ఒక వ్యాపారస్తుడు తన వ్యానులో పీడీఎఫ్ బియ్యాన్ని అక్రమంగా తరలించగా మర్రిపాడు వద్ద కొందరు యువకులు శనివారం రాత్రి అడ్డుకున్నారు. సుమారు 40 బస్తాలు పిడిఎఫ్ బియ్యం వ్యానులో ఉంది. ఈ విషయాన్ని ఆర్ఐ ప్రసన్న, వీఆర్వో ఉమాపతికి, పోలీసులకు చెప్పిన పట్టించుకోలేదు. సుమారు గంటకు పైగా పిడిఎఫ్ బియ్యాన్ని అడ్డుకున్నా అధికారులు ఎవరు రాకపోవడంతో వ్యాన్ లో దర్జాగా వెళ్లిపోయారు. దీంతో రెవెన్యూ అధికారుల తీరుపై పలువురు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వార కనుసన్నల్లోనే ఈ దందా సాగుతోందని, అందుకే రాలేదని పలువురు వాపోయారు.

## ఉమాగిరి చెరువులో..
# స్కూల్ బస్సు బోల్తా

* తప్పిన పెను ప్రమాదం * ఐదుగురు విద్యార్థులు గాయాలు
* ప్రమాద సమయంలో బస్సులో 35 మంది విద్యార్థులు
* ఆదుకున్న స్థానికులు



**మందస, ఫిబ్రవరి 15(వార్త):** మందస మండలంలో పెను ప్రమాదం తప్పింది. ఓ స్కూల్ బస్సు చెరువులో బోల్తాపడింది. ఆపద సమయంలో స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు బస్సులోని విద్యార్థులను రక్షించారు. పెద్ద ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. మందస పట్టణంలోని వివేకానంద విద్యానికేతన్ స్కూల్ విడిచిపెట్టే సమయంలో మందస నుంచి ఉమాగిరి మీదుగా భైరిసారంగపురం ఇతర గ్రామాలకు చెందిన సుమారు 35మంది విద్యార్థులను దించడానికి స్కూల్ బస్సు బయలుదేరింది. ఉమాగిరి గ్రామం వద్ద ఉన్న ఉమ్మణాదేవి చెరువు పక్క నుంచి బస్సు ప్రతీ రోజూ వెళ్తూ ఉంటుంది. ఈ రహదారి అధ్వాన్నంగా ఉంది. బస్సు ఉమాగిరి దాటి చెరువు గట్టుపై నుంచి ప్రయాణిస్తున్న సమయంలో ఒక్కసారి చెరువులోకి బస్సు బోల్తా పడింది. ఈ సమయంలో డ్రైవర్ అజాగ్రత్తే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. బస్సులోని చిన్నారులు హాహాకారాలు చేయడంతో సంఘటనా స్థలంలో ఉన్న ప్రజలు, ఉమాగిరి నుంచి గ్రామస్తులు హుటాహుటిన చేరుకుని.. విద్యార్థులను రక్షించారు. ప్రమాద స్థలంలో ఎవరూ లేకుంటే పెను ప్రమాదం జరిగి ఉండేదని ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు. ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. మందస 108 వాహనం చేరుకుని, ఈఎంటీ ఉప్పాడ గోపాలకృష్ణ, పైలట్ మరడ రామచంద్రారెడ్డి సంఘటనా స్థలంలోనే ప్రాథమిక చికిత్స చేసి, హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున బస్సు బోల్తా పడిన ప్రదేశానికి చేరుకుని, కన్నీటి పర్యవంతమయ్యారు. మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని, సహాయక చర్యలు చేపట్టారు. మండల విద్యాశాఖాధికారి ఎం. లక్ష్మణరావు కూడా ప్రమాద స్థలానికి చేరుకుని, ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



## మంత్రి అచ్చెన్నాయుడు కలిసిన
# జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్

**పలాస, ఫిబ్రవరి 15 (వార్త):** రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చం నాయుడుని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి, తమ సమస్యలను విన్నవించుకున్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా తమ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో అధ్యక్షులు బోయిన రమేష్ , ప్రధాన కార్యదర్శి శాసన పూరి మురళీకృష్ణ తదితరులు ఉన్నారు



# ముగిసిన రహదారి భద్రతా మాసోత్సవాలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 15(వార్త):** జిల్లాలో 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ముగింపు సమావేశం జరిగింది. జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రహదారి భద్రతపై పలువురు నిపుణులు, అధికారులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ ఏడాది జిల్లాలో 889 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, వాటిలో 285 మంది మరణించగా, 1043 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. అతివేగం, హెల్మెట్ ధరించకపోవడం వంటి కారణాల వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని గుర్తించారు. ఈ నేపథ్యంలో రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల పట్ల, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని నిర్ణయించారు. ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ సెన్స్ పెంపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో ఉప రవాణా కమిషనర్ విజయ సారధి మాట్లాడుతూ, రహదారి భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత కఠినంగా నిబంధనలు అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, ఆర్అండ్బి ఎస్ఈ జాన్ సుధాకర్, డిఎంహెచ్వో టీవీ బాలమురళీకృష్ణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ మోహన్ రావు, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు పీవీ. గంగాధర్, ఆర్.అనిల్, మున్సిపల్ ఇంజనీర్ దక్షిణామూర్తి, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ఉజ్వల్, రవాణా శాఖ అధికారులు, వివిధ పాంశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లాలో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు, షీల్డ్ లను ఈ సందర్భంగా బహుకరించారు.

**క్విజ్ పోటీ విజేతలు:**

– కె. లోహిత (9వ తరగతి) – కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ, గార
– ఎస్. రేఖ (9వ తరగతి) – కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ, గార
– బి. రాజానందిని (ఇంటర్ మొదటి సంవత్సరం) – శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, శ్రీకాకుళం
– జి. హితేష్ (ఇంటర్ మొదటి సంవత్సరం) – శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, శ్రీకాకుళం

**వ్యాసరచన పోటీ విజేతలు:**

–టి. హారిక (బి.ఎస్సీ, మూడవ సంవత్సరం) – ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలి
– ఎ. సూర్య (బి.ఎస్సీ, మూడవ సంవత్సరం) – ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలి
– పి. రేణుశ్రీ (డిగ్రీ ద్వితీయ సంవత్సరం) – ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నరసన్నపేట
– కె. రాము (డిగ్రీ ద్వితీయ సంవత్సరం) – ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నరసన్నపేట
– జె. ఝాన్సీ రాణి (9వ తరగతి) – సెయింట్ క్లారెట్ ఇ.ఎం. పాఠశాల, నరసన్నపేట
– జె. హెూయ్ (9వ తరగతి) – సెయింట్ క్లారెట్ ఇ.ఎం. పాఠశాల, నరసన్నపేట
– యు. మానస (8వ తరగతి) – సెయింట్ క్లారెట్ ఇ.ఎం. పాఠశాల, నరసన్నపేట
– డి. సింధుర (8వ తరగతి) – సెయింట్ క్లారెట్ ఇ.ఎం. పాఠశాల, నరసన్నపేట
– కె. హారిక (బి.ఎస్సీ, ద్వితీయ సంవత్సరం) – గాయత్రీ కళాశాల ఆఫ్ సైన్స్ మేనేజ్మెంట్, మునసబ్పేట
– ఎం. జోష్నవి (బి.ఎస్సీ, ద్వితీయ సంవత్సరం) – గాయత్రీ కళాశాల ఆఫ్ సైన్స్ మేనేజ్మెంట్, మునసబ్పేట
– డి. మేనక (బి.ఎస్సీ, ద్వితీయ సంవత్సరం) – గాయత్రీ కళాశాల ఆఫ్ సైన్స్ మేనేజ్మెంట్, మునసబ్పేట
– టి. తైవేన్ (డిగ్రీ) – ఆదిత్య డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం
– హసిని (డిగ్రీ) – ఆదిత్య డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం



## టీడీపీ కార్యాలయాన్ని సందర్శించిన అబ్జర్వర్

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 15(వార్త):** తెలుగుదేశం పార్టీ జోన్ వన్ అబ్జర్వర్ శ్రీనివాసరెడ్డి శనివారం స్థానిక పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. పార్టీ నాయకులతో వ్యక్తిగతంగా మాట్లాడారు. కార్యకర్తలను అభినందించారు. ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కలిగేలా అధినాయకత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట పార్టీ అధ్యక్షుడు కలమట వెంకటరమణ, విభూది సూరిబాబు, సింతు సుధాకర్, ఉమ్మి ఆనందరావు, ప్రధాన విజయరాం, మక్కా సాయిబాబా తదితరులు ఉన్నారు.

## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా జగన్నాయకులు



**మందస, ఫిబ్రవరి 15(వార్త):** మందస మండలం బెల్లుపట్టియా గ్రామానికి చెందిన దువ్వ జగన్నాయకులు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా నియ మితులయ్యారు. సోంపేటలోని అడిషినల్ డిస్ట్రిక్ట్ కోర్టులో బాబూరావు నియమితు లైన సందర్భంగా మందస మండల తెలుగుదేశం పార్టీ తరఫున ఆయనకు అభి నందనలు తెలిపారు. తాను నియమితులు కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యేలు గౌతు శిరీష, బెందాళం అశోక్, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్కు జగన్నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## పీఎం కిసాన్ కోసం రైతులు ఐడీ పొందాలి



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 15(వార్త):** మండలంలో ఉన్న ప్రతి రైతు కూడా ఫార్మర్ ఐడీ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి భార్గవి చెప్పారు. మండపల్లి, కేదారిపురం, బాల కృష్ణాపురం గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భగా ఆమె రైతులతో మాట్లాడుతూ ఈ రిజిస్ట్రేషన్తో పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, రాయితీ విత్తనాలు, క్రాప్ ఇన్సూరెన్స్, బ్యాంక్ నుంచి పంట రుణాలు, వ్యవసాయ యాంత్రీకరణ, సూక్ష్మ సేద్య పరికరాల కోసం ఉపయోగం ఉంటుందని తెలిపారు. రైతులు వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఆధార్, పట్టాదారు పాస్బుక్, ఫోన్ నెంబర్తో సంప్రదించాలని సూచించారు.

# విజయగౌరి గెలుపు.. విద్యారంగానికి మలుపు



**మందస, ఫిబ్రవరి 15(వార్త):** విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయ వ్యవస్థలో పేరుకు పోయి ఉన్న అనేక అపరిష్కృత సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేసే వ్యక్తి ఉత్తరాంధ్ర పీడీఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి అని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క వెంకటేశ్వర్లు అన్నారు. మందస మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో హరిపురంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమీక్షా సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ నూతన విద్యా విధానంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పిల్లలు చదువుకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఉపాధ్యాయుల పై పని భారం, ఒత్తిడి పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలతో పాటు ఇతర అనేక సమస్యలపై పోరాడిన అనుభవం విజయగౌరి కి ఉందని, మండలిలో ఉపాధ్యాయుల సమస్యలపై గళమెత్తుతారన్నారు. రాష్ట్ర కార్యదర్శులు కిషోర్ కుమార్, జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ చట్ట సభలో ప్రభుత్వాన్ని నిలదీసి విద్యా రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారినే ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అటువంటి పోరాట పటిమ కలిగినటువంటి ఎమ్మెల్సీలు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే అని అన్నారు. ఉత్తరాంధ్ర నుండి మొదటిసారిగా పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గున్న రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, జిల్లా అకాడమిక్ సెల్ కో కన్వీనర్ కంచరాన మాధవరావు, మండల ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు, కోశాధికారి సోమనాథ్ సిస్టు, సహాధ్యక్షుడు జన్ని సోమేశ్వరరావు, మండల పూర్వపు అధ్యక్షుడు పిన్నింటి కొండలరావు, జిల్లా కౌన్సిలర్లు తరిణి సోమేశ్వరరావు, ఆనల అప్పారావు, కంచరాన లేపాక్షి, నందిగాం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వన్ధన్ వికాస కేంద్రాలతో ..
## గిరిజన మహిళలకు ఉపాధి

**మందస, ఫిబ్రవరి 15(వార్త):** వన్ ధన్ వికాస కేంద్రాల ద్వారా గిరిజన మహిళలకు ఉపాధితో పాటు ఆదాయం మెరుగుపడుతుందని సీతంపేట ఐటిడిఏ అదనపు పథక సంచాలకుడు డాక్టర్ సన్యాసిరావు తెలిపారు. మందస మండల పరిధిలోగల కొంకడాపుట్టి, కొండలోగాం పంచాయితీలలో గల వన్ ధన్ వికాస కేంద్రాల వద్ద జీడి పిక్కల ప్రాసెసింగ్ సెంటర్ లను పరిశీలిస్తూ మాట్లాడారు. మండల పరిధిలోగల అన్ని వీడివీకేలు కూడా రన్నింగ్ కండిషన్లో ఉండాలని, నిత్యం గిరిజనుల ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేస్తూ ఆదాయాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. రైతుల నుంచి జీడిపిక్కలను సేకరించి కేంద్రాలను నడిపించాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో వెలుగు ఏ.పి.ఎం. పైడి కూర్మారావు, క్లస్టర్ కోఆర్డినేటర్లు ముఖలింగం, తారక మోహన్, స్వామినాయుడు, రాజా, జగబంధు, ఆనంద్, వీ.డి.వీ.కే. ప్రతినిధులు పాల్గొన్నారు.




# గంజాయి అక్రమ రవాణా చేస్తే సహించేది లేదు

**- డీఎస్పీ వెంకటప్పారావు**

**-11.667 కేజీల స్వాధీనం**

**- నలుగురు అరెస్టు**

**పలాస, ఫిబ్రవరి 15 (వార్త):** పలాస రైల్వే స్టేషన్ పరిధిలో రెండు వేరువేరు చోట్ల గంజాయి ముఠాలను కాశీబుగ్గ పోలీస్ సి.ఐ. పి. సూర్యనారాయణ బృందం పట్టుకుందిని కాశీబుగ్గ డిఎస్పీ వెల్లడించారు. డీఎస్పీ చెప్పిన వివరాలు ప్రకారం ఈ రెండు ఘటనలో మొత్తం 11.667 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్టు చెప్పారు. మొదటి కేసులో సునందన సబర్ తో కలిసి 8.457 కేజీల గంజాయిని నాలుగు ప్యాకెట్లుగా చేసి ముంబై వెళ్ళుటకు బిక్రమ్ మండల్ మోటార్ సైకిల్పై పలాస రైల్వే స్టేషన్ కు వస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. రెండో కేసులో గండహాతిలో 3.110 కేజీల గంజాయి ప్యాకెట్ను 21 వేల రూపాయలకు కొని తిరిగి సలుగురు వ్యక్తులు పలాస రైల్వే స్టేషన్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా రైల్వే క్వార్టర్స్ దగ్గర వాటర్ ట్యాంక్ సమీపంలో పోలీసులు... గంగవైన ఉదయ్కుమార్, గౌరవ్ పొరిచాను ఆధీనంలోకి తీసుకుగా, మరో ఇద్దరు నిందితులు పరారయ్యారు.



ఈ రెండు కేసుల్లో మొత్తం పదిమంది నిందితులను గుర్తించగా నలుగురిని ఆధీనంలోకి తీసుకొని మిగతా వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# సీబీఎస్ఈ టెన్త్ పరీక్షలు ప్రారంభం

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 15(వార్త):** సీబీఎస్ఈ పదో తరగతి బోర్డు పరీక్షలు శనివారం జ్ఞానభారతి పాఠశాలలో బోర్డు నియ మించిన ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్షలో భాగంగా ఇంగ్లీష్ సబ్జెక్టు పరీక్ష నిర్వహించారు. మొత్తంగా 63 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటన్నర వరకు ఈ పరీక్షను నిర్వహించారు. పరీక్ష ప్రారంభానికి ముందు పాఠశాల సెక్రటరీ సీఈవో జోహార్ ఖాన్ విద్యార్థు లకు బెస్ట్ విషెస్ తెలియజేశారు. వారికి పెన్నులను బహుకరించారు. పాఠశాల ప్రిన్సి పాల్ ఇందు భూషణ్ పండా, మేనేజర్ ప్రమోద్ కుమార్, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులకు బెస్ట్ విషెస్ అందించారు. ఈనెల 21వ తేదీ నుంచి 12వ తరగతి బోర్డు పరీక్షలు ప్రారంభం కానున్నాయి.



## నగర వీధుల్లో హరినామ సంకీర్తనలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 15(వార్త):** స్థానిక కలెక్టర్ బంగ్లా దరి పవిత్ర నాగావళీ నదీ తీరాన వెలసియున్న శ్రీకళ్యాణ వేంకటేశ్వరదేవస్థానంలో శనివారం శ్రీవారి సేవకులచే నగర వీధుల్లో హరినామ సంకీర్తనలు మరియు ఆలయ అర్చకులు శ్రీ బూరాడ.వంశీ స్వామి వారిచే శ్రీవారు... అమ్మవార్లకు విశేష అలంకరణ జరిపినట్లు అదేవిధంగా మధ్యాహ్నం భక్తులకు అన్నప్రాసాద వితరణ జరిగినట్లు కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొన్నట్లు మరియు సాయంత్రం శ్రీవారికి ప్రీతికరమైన నక్షత్ర,కుంభ, నేయి, కర్పూర, నవనీత పంచహారతులు, భజానాది కార్యక్రమంలు,చివరిగా పవళింపు సేవతో ముగిసినట్ల ఆలయ గౌరవ అధ్యక్షులు లోకనాదము. నందికేశ్వరరావు, అధ్యక్ష,కార్యదర్శిలు మఠ్రి. యోగేశ్వరరావు, బెహరా. నాగేశ్వరరావు మరియు కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

## మాజీ సైనికుల సంక్షేమ సంఘ అధ్యక్షునిగా తాండ్ర జనార్దనరావు



**ఆమదాలవలస, ఫిబ్రవరి 15(వార్త):** ఆమదాలవలస నియోజకవర్గ మాజీ సైనికుల సంక్షేమ సేవా సంఘం (రిజిస్టర్డ్ నంబర్. 73/2017) అధ్యక్షునిగా తాంఢ్ర జనార్దనరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ సభ్యులు పి.ఎస్.రావు, గురుగుబెల్లి సత్యనారాయణ, బర్రి సంజీవ రావు, జామి రమణయ్య మీడియాకు ప్రకటించారు. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి ఫిబ్రవరి 12 వరకు నామినేషన్లు స్వీకరించినట్లు తెలియజేశారు. అయితే నామినేషన్ ఒక్కటి మాత్రమే అవ్వటంతో దాఖలు చేసిన తాండ్ర జనార్ధన రావు గారి ప్యానెల్ ను ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ప్రకటించి వారికి డిక్లరేషన్ ఫారం లను అందజేసినట్లు ఎలక్షన్ కమిటీ తెలియజేసింది. ప్యానెల్‌లో ఉపాధ్యక్షునిగా పైడి సూర్యారావు, జనరల్ సెక్రటరీగా నానుపాత్రుని రామారావు, కోశాధికారిగా బొడ్డేపల్లి శ్రీనివాసరావు, కోఆర్డినేటర్‌గా పొన్నాడ శ్రీనివాసరావు ఉన్నట్లు ప్రకటించారు. ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు పూర్ణచంద్రరావు కటకం పాల్గొన్నారు.

## టూ టౌన్ పరిధిలో డ్రోన్ నిఘా

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 15(వార్త):** శ్రీకాకుళం రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గల నాగావళి నది పరివాహక ప్రాంతమైన డే అండ్ నైట్ వంతెన అనుకుని శాంతి నగర్ కాలనీ,బలగ తదితర నది పరివాహక ప్రాంతాలలో, పట్టణ చివర ప్రాంతాలలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా పెట్టి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేయడం జరుగుతుంది. శనివారం జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ చివర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్ తడితర నేరాలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టడం జరగుతుంది.పాడుపడిపోయిన ఇల్లు, శిథిలి నివాస గృహాలు పై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిరించి, బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం వంటి వారు పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.



# ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులకు సంపూర్ణ ఏర్పాట్లు చేయండి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 15(వార్త):** వచ్చే నెల 1 నుండి 20 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. దీనిలో భాగంగా జిల్లాలో ఈ పరీక్షల్లో హాజరుకానున్న విద్యార్థులకు ఎటువంటి సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేస్తున్నారో తెలుసుకునేందుకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం శనివారం పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలోగల ఆర్ఐఒ కార్యాలయంలో జిల్లా పర్యవేక్షణ అధికారి,పరీక్ష కమిటీ సభ్యులు, ప్రిన్సిపాళ్ళు,ఫ్లయింగ్ స్క్వాడ్, ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్ని పరీక్షా కేంద్రాలు, జోన్లు ఏర్పాటు చేశారు,హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత,వీరిలో బాలికలు,బాలురు ఎంతమంది, ఎన్ని ప్రభుత్వ కళాశాలలు, ఎన్ని ప్రైవేటువి కేటాయించారు, సంపూర్ణ సదుపాయాల ఏర్పాటులో భాగంగా త్రాగు నీటి సదుపాయం, చక్కని వెలుతురు, మరుగు దొడ్లు,ఫ్యాన్లు,సరిపడినన్ని బెంచ్ లు,కుర్చీలు ఏర్పాటు చేసేలా సంభందిత కళాశాలల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేశారా,పరీక్షలు జరగనున్న కేంద్రాల పరిధిలో విద్యుత్ సమస్యలు లేకుండా, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సంభందిత శాఖాధికారుల దృష్టికి తెచ్చారా,అలాగే మారుమూల ప్రాంతాల్లోని కళాశాలలకు హాజరయ్యే విద్యార్థులకు రవాణా ఇబ్బందులు తలెత్తకుండా విరివిగా బస్ లు ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ అధికారులకు ముందస్తు ప్రణాళికలు అందజేశారా,పరీక్ష కేంద్రాల ప్రాంగణాల్లో ప్రాథమిక వైద్యంతో ముడిపడి ఉండేలా సరిపడా మందులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసేలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారితో సంప్రదింపులు జరిపారా,సిసి కెమెరాలు ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు,సమస్యాత్మక పరీక్ష కేంద్రాలున్నాయా,వాటిపై ఎటువంటి చర్యలు చేపడుతున్నారు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి పి.దుర్గారావు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి తగు సలహాలు సూచనలు అందజేశారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నుండి మొదటి,రెండో సంవత్సరం విద్యార్థిని,విద్యార్థులు మొత్తం 75 పరీక్ష కేంద్రాల నుండి 40356 మంది, వీరిలో ఒకేషనల్ 2380 మంది హాజరవుతున్నారని, వీరిలో మొదటి ఏడాది 20389 మంది,రెండో ఏడాది 19967 మంది విద్యార్థులు ఉన్నారని వివరించారు,పర్యవేక్షణకు 1600 మంది ఇన్విజిలేటర్లు, 1480 సీసీ కెమెరాలు అమర్చుతున్నామని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచనలు, ఆదేశాలు అమలులో భాగంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సంపూర్ణ ఏర్పాట్లు జరిగేలా ప్రణాళికాయుత చర్యలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పరీక్షలను విజయవంతం చేస్తామన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరీక్ష కమిటీ సభ్యులు భీమేశ్వర రావు, నారాయణరావు, సింహాచలం, శ్యాం, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల సభ్యులు, ఎం.వాసుదేవ కుమార్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల సముదాయాల సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 15(వార్త):** విద్యాశాఖ ఆదేశాల తో అన్ని తరగతుల ఉపాధ్యాయులకు ఒక్క పూట శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్, కమిషనర్ ఆన్లైన్ సమావేశంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులకు పాఠశాలలో మెరుగైన శిక్షణ ఇవ్వడం కోసం ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని అధికారులు తెలియజేశారు. మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పురుషోత్తపురం, రత్తకన్న, కొలిగాం, ఈదుపురం, లొద్దపుట్టి, డొంకూరు ప్రాథమిక , ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలు ఉపాధ్యాయులకు సబ్జెక్టు వారి శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ఎంఈవోలు కురుమన అప్పారావు, ఎస్ విశ్వనాథం క్లస్టర్ కాంప్లెక్స్ లను పర్యవేక్షించి ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడమైనది. ఈ మీటింగ్‌లో ఈ అంశాలు ముఖ్యంగా చర్చించారు. బడుల్లో సి, డి గ్రేడు విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసిందిగా ఉపాధ్యాయులను సూచించడమైనది. పాఠశాలల్లో బోధనా సామర్థ్యాలను సులువైన పద్ధతిలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను సూచించడమైనది. ఈ కార్యక్రమం కాంప్లెక్స్ హెచ్ఎంలు ఆధ్వర్యం లో జరిగింది. అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిఆర్ఎంటిలు ,ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

**సంతబొమ్మాళి:** ప్రతి ఉపాధ్యాయులు తమ విజ్ఞానాన్ని పంచుకునే వేదికలు గా పాఠశాల సముదాయ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని బోరుభద్ర స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ పి.రామకృష్ణ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర పరిధిలోకి వచ్చే అన్ని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుల సముదాయ సమావేశం పాఠశాలలో శనివారం చైర్మన్ పి.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చదువులో వెనుకబడిన విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలు, బోధనా పద్ధతుల మీద ఉపాధ్యాయులు సవివరంగా చర్చించారు. వివిధ సబ్జెక్ట్స్ నందు కఠిన అంశాలను పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఎలా బోధించాలనే అంశం మీద విషయ నిపుణులు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, ధనుంజయరావు, ఉపాధ్యాయులు లోకేశ్వరరావు, బాడాన రాజు, కె.త్రినాధ రావు, వెంకట రెడ్డి, బాడాన ఉదయ్‌కుమార్, జనార్దనరావు, వెంకటరమణ , ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# థర్మల్ పవర్‌ప్లాంట్ ప్రతిపాదనపై దశల వారీ ఉద్యమం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 15(వార్త):** థర్మల్ పవర్ ప్లాంట్ విరమించుకునేంతవరకు దశల వారి ఉద్యమం కొనసాగుతుందని అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు హక్కుల సంఘాలతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ.యోగి అన్నారు. పర్యావరణానికి పచ్చదనానికి ప్రకృతికి తీవ్రం నష్టం వాటిల్లె థర్మల్ పవర్ ప్లాంట్ వద్దని థర్మల్ పవర్ ప్లాంట్ కు వంశధార నీరు మళ్లించినట్లయితే జిల్లా ఎడారిగా మారుతుందన్నారు. జిల్లాను సస్య శ్యామలం చేయాలంటే నదుల అనుసంధానం చేయాలని వక్తలు కోరారు. పవర్ ప్లాంట్‌తో నష్టాలు లేవని ఎమ్మెల్యే రవికుమార్ బహిరంగంగా చర్చికి సిద్ధపడగలరా అని చెప్పి ప్రశ్నించడం జరిగింది.ఈసమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి చాపల వెంకటరమణ, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకాల.మాధవరావు,సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు.కృష్ణమూర్తి,మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కే.వి.జగన్నాథం,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి, వైయస్సార్ పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్,వైఎస్ఆర్ పార్టీ నాయకులు తమ్మినేని.చిరంజీవినాగు,పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్రి.దానేష్, సోంపేట పోరాట కమిటీ నాయకులు బీల.ఢిల్లీరావు,బీసీ సంఘం నాయకులు చౌదరి లక్ష్మీనారాయణ,డిటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కోత ధర్మారావు, కేఎంపిఎస్ నాయకులు బెలమల ప్రభాకర్, పోరాట కమిటీ అధ్యక్షులు సురేష్ దొర, ప్రధాన కార్యదర్శి రవికాంత్, మహిళా సంఘం అధ్యక్షురాలు కృష్ణవేణి, కాకరపల్లి పోరాట కమిటీ అధ్యక్షుడు హన్నురావు, సరుబుజ్జిలి జడ్పిటిసి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 15(వార్త):** జిల్లాలోని ప్రతీ రైతు.. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు తప్పని సరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కోరాడ త్రినాధస్వామి రైతులకు సూచించారు. సంతబొమ్మాళి మండలం బోరుభద్ర రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు జరుగుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో నమోదును వేగవంతం చేయాలని వ్యవసాయ సహాయకులకు సూచించారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు, బోరుభద్ర వ్యవసాయ సహాయకురాలు ఐక మోహిని, అభ్యుదయ రైతులు వజ్జ ప్రభాకరరావు, మార్పు రాము, పొందూరు కృష్ణారావు, పొందురు అప్పన్న, పాలిన మల్లేసు, మార్పు రామారావు, అప్పిని జయవర్ధన్, మార్పు శంకరరావు పాల్గొన్నారు.



# గోదాం నిర్మాణానికి నిధులు మంజూరు

**- సజావుగా బియ్యం సేకరణ**

**-ఎఫ్‌సీఐ మేనేజర్ వేణుగోపాల్**



**ఆమదాలవలస, ఫిబ్రవరి 15(వార్త):** ఆమదాలవలస ప్రస్తుతం ఉన్నటువంటి వేర్ హౌసింగ్ గోదాముల స్థానంలో అదనంగా నాలుగువేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని స్థానిక వేర్ హౌసింగ్ మేనేజర్ వేణుగోపాలరావు తెలిపారు. శనివారం వేరే హౌసింగ్ గోదాముల రోడ్డు వేసేందుకు, నూతన గోదాం నిర్మాణం చేపట్టేందుకు అధికారులు శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ గత నెలలో ఎండి జి. సురేష్ కుమార్ గోదాముల పరిశీలన సందర్భంగా అదనపు గోదాం నిర్మాణానికి, రోడ్డు నిర్మాణా ప్రతిపాదనలు చేసి నిధులు మంజూరు చేశారని చెప్పారు. అందులో భాగంగా అధికారులు శనివారం సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు 11890 మెట్రిక్ టన్నుల బియ్యం గోదాములకు చేరిందన్నారు. ఎఫ్ సి.ఐ. గోదాముల్లో ప్రస్తుతం 1000 మెట్రిక్ టన్నుల బియ్యం నిలువ చేసేందుకు సామర్థ్యం ఉందన్నారు. ఈ ఏడాది బియ్యం సేకరణ సజావుగా జరుగుతుందని చెప్పారు. ఇటీవల టెక్నికల్ అధికారులు గోదావను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని, గోదాంలో ఉన్న బియ్యం నిలవలకు రికార్డుల్లో ఉన్న వివరాలకు సరిపోయని సంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిపారు. గతంలో బియ్యం లోడింగ్ అన్లోడింగ్ సమయాల్లో అమాలీలు ఇబ్బందులకు ఉండేవని నేడు ఆ పరిస్థితి లేదని అమాలీలుగా ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నిర్వ నిర్వహణ, ఇతర విషయాల్లో ఆమదాలవలస ఆదర్శంగా నిలిచిందన్నారు. బియ్యం స్టోరేజ్ చార్జీల నిర్వహణలో లాభాల్లో నడవడంతో ఎండి, సురేష్ కుమార్, ఆర్ ఎం రాజశ్రీ గత నెల పర్యటన సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేసినట్టు చెప్పారు. మెయిన్ రోడ్ నుండి గోదాముల వరకు రోడ్డు వేసేందుకు సిబ్బంది సర్వే నిర్వహించినట్టు మేనేజర్ వేణుగోపాలరావు తెలిపారు.



## రహదారి భద్రత ప్రతి ఒక్కరిది

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 15(వార్త):** రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమం శనావారం శ్రీకాకుళం 1డిపో గ్యారేజీ ఆవరణలో గల సమావేశ మందిరం నందు జరిగింది. జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ.విజయకుమార్ అధ్యక్షత వహించారు. శ్రీకాకుళం టౌన్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, వివేకానంద, ప్రాంతీయ రవాణా అధికారి రాజు ముఖ్య అతిథులుగా హాజరై, ఆర్టీసీ డ్రైవర్ల సేవలను కొనియాడారు. ఆరోగ్యం, ఆహారపు అలవాట్లు పై అవగాహన కల్పించారు. విజయకుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన డ్రైవర్లు బి.వి.ఆర్. మూర్తి, వై.జి.రావు, కే.రమణకు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు, అసోసియేషన్ నాయకులు, భద్రతా దళం, నిఘా విభాగపు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్స్ నూతన కార్యవర్గం ఎంపిక



**మందస, ఫిబ్రవరి 15(వార్త):** మందస మండలంలోని గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న డిజిటల్ అసిస్టెంట్స్ నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. మందస పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా బూతాడ వాసుదేవ, జనరల్ సెక్రటరీగా బోర్లె గిరిజ, ట్రెజరర్ గా నగిరి శ్రవణ్ కుమార్ గా ఎన్నిక అయ్యారు. అనంతరం సంఘ కార్య వర్గ వివరాలతో కూడిన పత్రాన్ని ఎంపీడీఓ ఎన్.రమేష్ నాయుడు, పరిపాలనాధికారి బి.రుషేశ్వరరావులకు అందజేశారు.

## బ్రహ్మోత్సవాలకు అధికారులకు ఆహ్వానం



**మందస, ఫిబ్రవరి 15(వార్త):** మందస ఇలవేల్పు శ్రీవాసుదేవుని బ్రహ్మోత్సవాలకు మీరు తప్పక రావాలి.. స్వామి ఆశీస్సులు పొంది, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని శ్రీవాసుదేవసేవా సమితి ప్రతినిధులు అధికారులను ఆహ్వానించారు. ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులైన గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు అనిల్ కుమార్పాండే, శానాపతి కిషోర్కుమార్, కరతల తిరుపతిరావు ఎంపీడీఓ నడిమింటి రమేష్ నాయుడు, తహసీల్దార్ ఎస్.హైమావతిలకు ఆహ్వానం పత్రికలను అందజేశారు. అదేవిధంగా మందస ఎస్ఐ కె. కృష్ణప్రసాద్, ఇతర శాఖల అధికారులకు, ఇన్చార్జిలను కలిసి, ఆహ్వానం పత్రికలను అందజేసి, వారిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం అందజేశారు. ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, జిల్లా ఉన్నతాధికారులకు శ్రీవాసుదేవుని 16వ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. కాగా, బ్రహ్మోత్సవాలకు మందస ముస్తాబవుతుండగా.. మరో వైపు పోలీసులు ఉత్సవాలకు సక్రమంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నారు.



# గ్రామాలు.. పట్టణాల్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 15(వార్త):** పురపాలక సంఘ పరిధిలో శనివారము అవసరాలు – వనరులు అనే థీమ్‌తో కార్యక్రమం చేపట్టారు. తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర చెత్తగా ఇంటి వద్ద నుండే వేరు పరచి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందించుట ద్వారా కలుగు ఉపయోగముల గురించి ప్రజలకు వివరించారు. మున్సిపల్ కమీషనర్ రమేశ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధ్యార్ధులకు పాఠ శాల స్థాయి నుండి పిల్లలకి స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమములో శానిటరీ ఇన్ స్పెక్టర్ ఉపేంద్ర, పారిశుద్య, పర్యావరణ కార్యదర్శులు, మెప్మా సిబ్బంది, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.






**వంగర, ఫిబ్రవరి 15(వార్త):** ఆంధ్రప్రదేశ్లోని ప్రతి నెలా మూడో శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం 'స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివాస్ లో భాగంగా మూడవ శనివారం వంగర మండల మగ్గూరు, అరసాడ గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో గల చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లోపింటి త్రినాథరావు, విస్తరణాధికారి కె.రామారావు, సచివాలయం సిబ్బంది, హెల్త్ అంగన్వాడి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 15(వార్త):** ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో రాష్ట్ర ప్రభుత్వ అదేశలు మేరకు దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ భరత్ కార్యక్రమం లో భాగంగా శ్రీ అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం సిబ్బంది తో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి వైధిక సిబ్బంది, పాలు సేవ కార్యకర్తలు ఆలయ లోపల, ఆలయ పరిసరాలు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనరు కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజీ, భక్తులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.





**పలాస, ఫిబ్రవరి 15 (వార్త):** స్వచ్ఛ ఆంధ్ర సాధనకై కృషి చేద్దామని పలాస ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పలాసలో " కళాశాల స్వచ్ఛత కార్యకవర్గం కార్యవర్గం" వారి ఆధ్వర్యంలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి నెల మూడవ శనివారం కళాశాల ప్రాంగణంలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తను కలపకుండా వేరు చేయవలెను అని, తడి చెత్తకు ఆకుపచ్చ చెత్తకుండీను, పొడి చెత్తకు నీలం రంగు చెత్తకుండీను, గృహము నుండి వెలువడు హానికర చెత్తను ఎరుపు రంగు చెత్తకుండీలో వేయవలెను అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను విద్యార్థులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిచే ఎస్ ఏ ఎస్ ఏ కోఆర్డినేటర్ డాక్టర్ పి మధు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. రోజువారి శానిటేషన్ పరిశీలనలో భాగంగా శనివారం పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు విస్తృతంగా పర్యటించి స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. కాశీబుగ్గ 17వ వార్డు ఎంపీడీవో ఆఫీసు రోడ్డు స్వీపింగ్ ను పరిశీలించారు. 14వ వార్డు కేటి రోడ్డు ఆర్కె పోలీస్ కాలనీలలో బాబ్ కార్ట్ మిషన్తో డ్రైన్స్ లో సిల్ట్ తీయిస్తున్న పరిస్థితిని పరిరక్షించారు. అన్నా క్యాంటీన్ పరిసర ప్రాంతంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కాశీబుగ్గ ఓల్డ్ బస్టాండ్ రోడ్ లో గల "అన్న క్యాంటీన్" ను రోజువారి తనిఖీల్లో భాగంగా తనిఖీ చేసి, బెనిఫిషియర్స్ కు ఇచ్చిన బ్రేక్ ఫాస్ట్ మెనూ లో క్వాలిటి–క్వాంటిటీ చెక్ చేసి , ప్రభుత్వ నిబంధనల మేరకు సరఫరా చేయవలసినదిగా నిర్వాహకులను కమిషనర్ ఆదేశించారు. పలాస మున్సిపల్ కార్యాలయం చేరుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కమిషనర్ తో పాటు ఇంచార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్లు ఉదయ్ పాత్ర, వెంకటేష్ శానిటేషన్ సూపర్వైజర్లు మోహన్, గోపాల్పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546